# ఇదే ఆఖరి గడువు


నవభూమి
నల్లగొండ అనుబంధం
05 అక్టోబర్,2024 శనివారం పేజీలు:5
www.epaper.navabhoomi.in



**రాజాపేట, –నవభూమి:** ప్రభుత్వం ఎంత నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతూనే ఉంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిత్యం ఎక్కడో ఒకచోట క్వింటాళ్ల కొద్ది పీడీఎస్ బియ్యం పోలీసులకు పట్టుబడుతోంది. ఈ అక్రమ రవాణాను కట్టడి చేసేందుకు, అర్హులకే బియ్యం అందేలా చూసేందుకు ప్రభుత్వం రేషన్ కార్డులకు 'ఈ కేవైసీ' (ఎలక్ట్రానిక్– నో యువర్ కస్టమర్)ని తప్పనిసరి చేసింది. ఈ ప్రక్రియ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకే రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకుంటోంది. ఏదైనా కుటుంబంలో ఒక లబ్ధిదారు ఈ కేవైసీ చేయించుకోకుంటే వారి పేర్లను కార్డుల్లోనుండి తొలగించనున్నారు. ఇందుకోసం పలు దఫాలుగా పొడిగించిన గడువును ప్రభుత్వం తాజాగా మళ్లీ పొడిగించింది. నెలాఖరుతో ముగియనున్న తేదీని డిసెంబరు 31 వరకు పెంచింది. మరోసారి ఈ అవకాశం ఉండబోదని, నిర్లక్ష్యం చేసిన లబ్ధిదారులు ఆ తర్వాత రేషన్ పొందలేరని ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. 80శాతం కూడా దాటని ప్రక్రియ.. ఈ కేవైసీ నమోదు ప్రక్రియ కార్యక్రమం గత భారాస ప్రభుత్వ హయాంలో మొదలైంది. నల్గొండ జిల్లాలో 3,68,041 మంది, సూర్యాపేట జిల్లాలో 2,50,916 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,78,926 మంది ఇంకా ఈ కేవైసీకి నోచుకోలేదు. ఏ ఒక్క జిల్లాలోనూ ఈ కేవైసీ 80 శాతం పూర్తి కాలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఇంకా 7,97,883 మంది లబ్ధిదారులు ఈ కేవైసీ చేయించుకోవాల్సి ఉంది. లబ్ధిదారులు ఈ సారి నిర్లక్ష్యం చేస్తే ప్రయోజనం కోల్పోయే అవకాశం ఉంది. తస్మాత్ జాగ్రత్త.. జాప్యానికి పలు కారణాలు.. ఎక్కువ మందికి ఆధార్ నవీకరణ, బయోమెట్రిక్ వంటి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. గత పదేళ్లలో చాలా మంది చనిపోయారు. వారి వివరాలు అప్‌డేట్ చేయకపోవడం. యువతులు, వివాహాలు చేసుకుని అత్తవారిళ్లకు వెళ్లిపోయారు. కొత్త కాపురాలు పెట్టిన వారికి నూతన కార్డులు మంజూరు కాలేదు. లబ్ధిదారుల పేరుతో కొందరు డీలర్లు రేషన్ నిల్వలు పక్కదారి పట్టిస్తున్నారనే విమర్శలున్నాయి. క్షేత్రస్థాయిలో పలు సమస్యలున్నప్పటికీ కొత్తకార్డులు లేకున్నా రేషన్ బియ్యం పంపిణీ ఆహారభద్రత కార్డుల ఆధారంగా యథావిధిగా కొనసాగుతుంది.



3

న్యాయవాదుల కోసం చట్టాలు

# అమలుచేయాలి



**తుంగతుర్తి, –నవభూమి:** దేశంలో, రాష్ట్రంలో న్యాయవాదులపై దాడులకు అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ జిల్లాలో పలుచోట్ల గురువారం న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా కోదాడ, హుజూర్‌నగర్, తుంగతుర్తి కోర్టుల ఆవరణల్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్‌లో సిటి సివిల్ కోర్టులో న్యాయవాది షేక్ ఖలీంపై కేసు ప్రత్యర్థులు సెప్టెంబరు 29న దాడికి పాల్పడటం సరికాదన్నారు. వృత్తిపరంగా నిక్కచ్చిగా వ్యవహరించే న్యాయవాదులపై దాడులు జరగడం దురదృష్టకరమన్నారు. దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడులకు పాల్పడే వ్యక్తులపై ప్రభుత్వాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోదాడలో జరిగిన నిరసనలో బార్ అసోసియేషన అధ్యక్షుడు ఎస్ఆర్‌కే మూర్తి, ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంతరావు, కాకర్ల వెంకటేశ్వరరావు, పాలేటి నాగేశ్వరరావు, రంజానబాషా, సిలివేరు వెంకటేశ్వర్లు, ఏదుల కృష్ణయ్య, శ్రీదేవి, ఉయ్యాల నరసయ్య, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. హుజూర్‌నగర్‌లో బార్ అసోసియేషన ప్రధానకార్యదర్శి జక్కుల వీరయ్య, కాల్వ శ్రీని వాసరావు, నట్టె సత్యనారాయణ ఆధ్వర్యంలో జిల్లా అదనపు న్యాయమూర్తికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, యాదగిరి, గోపాలకృష్ణ, శ్రీనివాస్, సురేష్, గోపీ, లక్ష్మారెడ్డి, అంజయ్య, నాగార్జున, చం ద్రయ్య, సైదాహుస్సేన, శ్రీనునాయక్, వెంకటేష్ పాల్గొన్నారు. తుంగతుర్తిలో బార్ అసోసియేషన అధ్యక్షుడు తాళ్లపెల్లి సత్యనా రాయణ, మాజీ అధ్యక్షుడు జిల్లా కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ఫర్హీన, న్యాయవాదులు బానోతు ప్రతాప్, చంద్ర మౌళి, రాజారాం, అనిల్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు.



2

## మిర్యాలగూడలో క్యాన్సర్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

### జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన మట్టిమనిషి పాండురంగారావు




**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 4:–**నల్లగొండ జిల్లాలో అతి పెద్ద అభివృద్ధి చెందుతున్న ప్రాంతం మిర్యాలగూడ. ప్రతి అభివృద్ధి వెనక అనేక విద్వ%శీ%సాలు ఉంటాయన్నారు. అందులో మిర్యాలగూడలో ప్రపంచం లోనే ఎక్కువ బియ్యం పరిశ్రమలు వున్న ప్రాంతం, చుట్టూ సున్నాపురాయి (సిమెంట్ ) పరిశ్రమలు,అత్యంత ప్రమాద క్యాన్సర్ కారకమైన క్రొమైట్ వ్యర్థాలు టన్నుల కొద్ది నిల్వ వున్న చోటు.మామూలుగానే ప్రజలు అనేక అనారోగ్య కారక జీవన శైలిని అలవర్చుకున్నారు.తినే ఆహారం అంతా కల్తీ –నకిలీ – రసయనాల మందులు నిండిన వి కావడం తో అనేక అనారోగ్య సమస్యలు. అందులో ప్రధాన మైన ది క్యాన్సర్. యాట వేలాది మంది క్యాన్సర్‌కు బాధితులు అవుతున్నారు. వందల మంది మరణిస్తున్నారు. క్యాన్సర్ మరణాలకు అనేక కారణాలు వున్నా. ప్రధాన మైన కారణం వైద్యం అందుబాటులో లేకపోవడం.హైద్రాబాద్ కెళ్ళి అనేక వ్యయప్రయాసలు పడి బాగుచేయంచుకునే స్థోమత లేకపోవడం చేత మరణాల సంఖ్య పెరుగుతుంది.మిర్యాలగూడ ఎన్నోరకాలుగా అభివృద్ధి చెంది మరణాలకు కారణమవుతుంది.అట్టి మరణాలను నివారించడానికి మిర్యాలగూడ చుట్టూ 30 కిలోమీటర్ల పరిధిలో లక్షలాది మంది ప్రజల ఆరోగ్యాలు కాపాడటం, మరణాలు నివారించడం కోసం తక్షణమే అతి పెద్ద క్యాన్సర్ నివారణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. దీనికోసం మిర్యాలగూడలో ఖబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు.అందులో 626 గాని ఆలగడప లో వున్న 829, 833, 834 సర్వే నెంబర్లల్లో ఖబ్జదారులను ఖాళీ చేయించి క్యాన్సర్ ఆసువత్రి నిర్మించి ఈ ప్రాంత ప్రజలను కాపాడ వాల్సిందిగా ప్రజారోగ్య నిర్మాణానికి పునుకోవాల్సిందిగా కోరారు. శాశనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా మంత్రులు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లమాద ఉత్తంకుమార్రెడ్డి.శాసన మండలి సభ్యులు ఆరోగ్య శాఖా మంత్రి. దామోదర రాజనర్సింహా, ఆరోగ్య శాఖా కార్యదర్శి. లోకసభ సభ్యులు కూందురు రఘువీరరెడ్డి, శాసనమండలి సభ్యులు మంకెన కోటిరెడ్డిలకు వినతిపత్రాలను పంపించానన్నారు. సమావేశంలో పూసపాటి గోపి దారం లింగరాజు,జానీ, ఇంద్రపల్లి మహేష్ పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు బతుకమ్మపై అవగాహన

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 4:–** మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో బతుకమ్మ సంబరాలు కార్యక్రమంలో భాగంగా సిడీపీఓ ఆర్.మమత ఆధ్వర్యంలో సుందర్ నగర్ అంగన్వాడి కేంద్రాల పరిదిలో ఆట పాటలతో బతుకమ్మ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ, మన తెలంగాణా రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మను మహిళలు అందరూ ఘనంగా నిర్వహించుకోవాలని, పిల్లలు చిన్నప్పటి నుండే మన సంప్రదాయాలను నేర్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జి.చంద్రకళ సూపర్వైజర్లు నజీమా బేగం, రాధిక, సుశీల, లీలాకుమారి, పద్మ, హేమాదేవి,అంగన్వాడీ టీచర్లు టీ.శ్రీదేవి, పి.పద్మ, టీ.సరిత, ఎ.ఝాన్సీ హెల్పర్స్ ఎ.రమాదేవి, బి.నాగమ్మ, ఎ.స్వరూప, సిహెచ్.సునీత లబ్దిదారులు పాల్గొన్నారు .



### ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన

## హామీలను అమలు చేయాలి

- కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలి
- సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు తుమ్మల

**మిర్యాలగూడ అక్టోబర్ 4:–** అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు శుక్రవారం స్థానిక సోమనాథ్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లకు వేతన%శీ% 18 వేలు ఇవ్వాలని కోరారు. అధికారంలో వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని కనీస వేతనం 18వేలు ఇస్తామని రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్గాలకు రెండు లక్షలు ఆయాలకు లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించిందని వాటిని వెంటనే అమలు చేయాలన్నారు. అంగన్వాడీలతో సర్వేల పేరిట వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే అరకొర వేతనాలతో కుటుంబాలను పోషించుకుంటున్న అంగన్వాడీలు నిత్యం విధి నిర్వహణలో ఉంటూ అనారోగ్య పాలవుతున్నారని చెప్పారు. రిపోర్టుల పేరిట అధికారులు వేధిస్తున్నారని దానిని మానుకోవాలన్నారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. అంగన్వాడీల వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆ ఆలోచనను విరమించుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, నాణ్యమైన పౌష్టికాహారం సక్రమంగా అందేలా ప్రభుత్వం



కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా భవిష్యత్తులో బలమైన పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షురాలిగా బొందు పార్వతి, ప్రధాన కార్యదర్శిగా సైదమ్మ, ఉపాధ్యక్షులుగా మంగ్లి, స్వరాజ్యం, రాధాబాయి, సహాయ కార్యదర్శిలుగా తుడి అరుణ, మహేశ్వరం ప్రమీల, విజయలక్ష్మి, ప్రచార కార్యదర్శిగా శోభ, కోశాధికారిగా రషీదా లను ఎన్నుకున్నారు. సమావేశంలో సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్రెడ్డి, యూనియన్ నాయకులు రాధాబాయి, ప్రమీల, మంతి స్వరాజ్యం, రషీదా, అరుణ, విజయ్, శోభ పాల్గొన్నారు.

### ఆ ఊరంతా లారీలే..

## వంద మందికి పైగా డ్రైవర్లే



**నారాయణపురం, –నవభూమి:** ఆ ఊళ్లో ఎవరినైనా కదిలిస్తే.. మా నాన్న డ్రైవరు, మాకు లారీలు ఉన్నాయి. మా అన్న డ్రైవరే.. మా తమ్ముడు డ్రైవరే, వాళ్లకు లారీలు ఉన్నాయని చెబుతుంటారు.ఎందుకంటే ఆ గ్రామంలో వందకుపైగా లారీ పరిశ్రమనే నమ్ముకొని జీవిస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంది. 130 కుటుంబాలు ఉన్న ఈ ఊరిలో ప్రతి ఇంటిలో వ్యక్తి లారీ పరిశ్రమపైనే ఆధారపడి జీవిస్తుంటారు. ఇలా గ్రామంలో లారీ ఓనర్లు, డ్రైవర్లు, క్లీనర్లుగా పనిచేస్తున్నారు. ఊర్లో సుమారు 150కు పైగా లారీలు ఉండేవి. 45 ఏళ్లుగా ఈ వృత్తినే నమ్ముకొని జీవనం సాగిస్తున్నారు. ఇక్కడ కొన్ని కుటుంబాల్లో ఒక్కరికి నాలుగు వరకు లారీలు ఉండటం విశేషం. మొదట క్లీనర్‌గా పనిచేసిన వారు డ్రైవర్లుగా మారారు. తర్వాత లారీ ఓనర్ కమ్ డ్రైవర్‌గా.. రాను రాను లారీలకు యజమానులుగా మారి ఒక్కొక్కరు రెండు నుంచి నాలుగు లారీలతో వ్యాపారం కొనసాగిస్తున్నారు. కొంత మంది డ్రైవింగ్ ఫీల్డ్‌కు సంబంధం లేకున్నా లారీ యజమానులుగా మారి డ్రైవర్లతో లారీ పరిశ్రమను నమ్ముకొని ఉపాధి పొందుతున్నారు. ఇక్కడ ప్రస్తుతమున్న యువత చాలా వరకు లారీ డ్రైవర్లుగానే ఉపాధి పొందుతున్నారు. కరోనా విపత్తుల తర్వాత డ్రైవర్ వృత్తి ఇబ్బందికరంగా మారడంతో పాటు వ్యాపారం అంత లాభాసాటిగా లేకపోవడంతో గ్రామంలో లారీ వృత్తి మసకబారుతోంది. నాలుగు లారీలు ఉన్నవారు ఒకటి రెండుకు వచ్చారు. ఒక్క లారీ ఉన్న వారు డ్రైవర్లుగా మారారు. ప్రస్తుతం ఇప్పుడు సుమారు వంద లారీల వరకు ఉన్నాయి.నలభై ఏళ్ల క్రితం మొదటసారి అంతటి భిక్షపతి కొనుగోలు చేసిన లారీ (దాచిన చిత్రం) మొదట ఆ ఇద్దరే ..మొదట ఈ గ్రామంలో అంతటి భిక్షపతి, యాదయ్యలు 1980లో డ్రైవర్లుగా ఉన్నారు. వీరి వద్ద క్లీనర్‌గా వెళ్లి డ్రైవర్లుగా మారుతూ.. ఒకరి నుంచి ఒకరు ఊరంతా లారీ డ్రైవర్లు, ఓనర్లుగా మారారు. మొదట గ్రామంలో లారీ యజమానిగా మారింది కూడా అంతటి భిక్షపతే.. ఐతే ఈ ఊర్లో డ్రైవర్లుగా పని చేసి వయసు మీద పడిన వారు ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్నారు. ఆ ఇంట్లో లారీ పరిశ్రమను మాత్రం వదలేదు. దసరా పండుగ రోజు ఈ లారీలన్నీ స్వగ్రామం చేరుకుంటాయి. లారీల రాకతో ఈ గ్రామం సందడిగా మారుతుంది. తెలంగాణ రాష్ట్ర ఇసుక లారీల యాజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సుర్వి యాదయ్య, ఆటో నగర్ ఇసుక లారీల యజమానుల సంఘం అధ్యక్షుడిగా ఉన్న సుర్వి రాజుగౌడ్ అల్లందేవిచెర్వు గ్రామస్థులే కావడం విశేషం.



## డ్రం సీడ్ వేయడం వలన రైతులకు అధిక దిగుబడులు

### కెవికే శాస్త్రవేత్తలు నరేష్ కిరణ్



**పెన్‌పహాడ్ అక్టోబర్ 4 ( నవభూమి )** పెన్ పహాడ్ మండలంలోని దూపాడు, లింగాల గ్రామలలో ఐ.సి.ఎ.ఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్ర నగర్ ఆధ్వర్యం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీ.ఎస్.ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి వరి సాగు పై చేసే రైతులకు బెంచ్ మార్క్ సర్వే నిర్వహించారు. బెంచ్ మార్క్ సర్వేలో భాగంగా రైతుల నుండి డ్రం సీడర్ సాగు చేసేనేల రకాలు, విత్తన రకాలు, ఎన్ని మొతదూలో ఎరువులు వాడినారు, చీడ పీడల సమస్య, నీటి యజమాన్య పద్ధతులు, కలుపు యాజమాన్య పద్ధతులును రైతులను శాస్త్రవేత్తలు ఆడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కే . వి.కే- శాస్త్రవేత్తలు డి.నరేష్, ఎ. కిరణ్, క్షేత్ర సహాయకులు జి.సంతోష్, టి.శ్రీకాంత్ కే.అజయ్, , రైతులు దొంగిరి అరవింద్, ఎం. శంకర్, ముదిగొండ వీరయ్య, బిట్టు వెంకన్న, గుండు శ్రీనివాస్ కొప్పోలు రంగమ్మ , గోపగాని మంగమ్మ , ముదిగొండ అంజమ్మ తదిరులు పాల్గొన్నారు.

## ఆటోరీక్షా డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### డిఎస్పి రాజశేఖర్ రాజు

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 4:–** ఆటో రిక్షా డ్రైవర్లు, ఓనర్లు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు కోరారు. శుక్రవారం ఆర్టీసి డిపోలో స్థానిక పోలీస్, ఆర్టీసీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అందరికీ ట్రాఫిక్ నియమాలు గురించి వివరిస్తు ప్రజలకు ఇబ్బంది పెట్టకుండా ఆటోలు నడపాలని కోరారు. రోడ్లపై, బస్ స్టాండ్ లో ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ఆపకుండా పక్కకు ఆపాలని కోరారు. బస్ స్టాండ్ ఇన్ గేట్ నుండి ఔట్ గేట్ నుండి లోపలికి ఆటోలు రాకుండా బస్ స్టాండ్ మధ్య గేట్ లో మాత్రమే ప్యాసింజర్స్ కోసం ఆపాలని కోరారు. ఆటోరిక్షాలలో ఓవర్ లోడ్ తగదని అన్నారు. సౌండ్ సిస్టమ్ ఉండవద్దని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఒన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ లు కోట కరుణాకర్, పి.నాగార్జున, టూ టౌన్ ఎస్ఐ రాంబాబు, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ బాబు, మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ జి.రాంమోహన్రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) డి.భారతిబాయి, అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ యాదగిరి సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ జానకిరాంరెడ్డి పాల్గొన్నారు.






## సమాజ మార్గదర్శకుడు

# మహాత్మాగాంధీ



**చిట్యాల –నవభూమి:** దేశం కోసం త న జీవితాన్నే త్యాగం చేసిన మహనీయుడు మహాత్మాగాంధీ సమాజానికి మార్గదర్శకుడని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆకాంక్షించా రు. గాంధీ జయంతిని పురస్కరించుకుని నల్లగొండ చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులో రహదారి పక్కన ఉన్న గాంధీ గుడిలో బుధవారం జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతి?థిగా సుఖేందర్‌రెడ్డి హాజరు కాగా గాం?ధీ గుడి ట్రస్టీ సీత, సభ్యులు, పురోహితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. గర్భగుడిలో గాంధీ విగ్రహానికి ప్రత్యేక పూజల్లో చైర్మన్, మాజీ సీఎం కేసీఆర్ బావమరిది జోగినపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. గాం ??ధీ గుడి నిర్మించి పదేళ్లయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ఏపీలోని పల్నాడు జిల్లాకు చెందిన భక్తులు బహూకరించిన వెండి కిరీటాన్ని గర్భగుడిలోని గాంధీ విగ్రహానికి ధారణ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ అహింసావాదంతో ప్రజాస్వామ్యాన్ని తీసుకురావడంలో కీలక భూమిక పోషించిన మహనీయుడు గాంధీ స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చారన్నా రు. గాంధీ దేశానికే కాదు ప్రపంచానికే మార్గదర్శకుడు అన్నారు. హైదరాబాద్-విజయవాడ రహదా రి మార్గంలో గాంధీ గుడిని నిర్మించడంతో భక్తులు పెద్దఎత్తున దర్శించుకునే అవకాశాన్ని కల్పించిన ట్రస్టు సభ్యులను అభినందించాల్సిందేనన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కందిమళ్ళ శిశు పాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, తేరటుపల్లి హనుమంతు, వనమా వెంకటేశ్వర్లు, మేడిశెట్టి శ్రవణ్, రంగా వెంకటేశ్వర్లు, ముద్దసాని రమణారెడ్డి, నీలకంఠం లింంగస్వామి, ఏదుళ్ళ అజిత్‌రెడ్డి, కలకుంట్ల రవి, ఏళ్ళ చంద్రశేఖర్, కోనేటి యాదగిరి, పల్లపు బుద్ధుడు, పోలగోని స్వామి, జన్నపాల శ్రీను, గాంధీ గుడి సిబ్బంది పాల్గొన్నారు. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల కోసం గాంధీ కృషి .సమాజంలో ప్రతిఒక్కరూ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కలిగి ఉన్నప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లని, అందుకోసమే గాంధీ మహాత్ముడు కృషి చేశారని ప్రిన్సిపల్ సెషన్స్ జిల్లా జడ్జి ఎం.నాగరాజు అన్నారు. గాంధీ జయంతి, ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా జైలులో ఏర్పాటు చేసిన ఖైదీల సంక్షేమ దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడును వదిలి మంచిమార్గంలో పయనించడానికి ప్రతిఒక్కరూ సమాజానికి అనుగుణంగా ఉండాలన్నారు. కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ తప్పులు అందరూ చే స్తారని, చేసిన తప్పును పశ్చాత్తాపంతో సరిదిద్దుకొ ని, తిరిగి చేయకుండా ఉండాలన్నారు. జిల్లా జైల్ సూపరింటెండెంట్ ప్రమోద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 12వ బెటాలియన్ కమాండెంట్ సత్య శ్రీనివాసరావు,జిల్లా జైలర్ బాలకృష్ణ, ఇన్‌చార్జ్ ఆర్డీవో శ్రీదేవి, తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.సత్యాగ్రహమే ఆయుధంగా, అహింసామార్గంలో పోరాడి భారత దేశానికి స్వాతంత్ర్యం అందించిన మహనీయుడు మహాత్మాగాంధీజీ అని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎస్పీ రాములు నాయక్, ఏవో శ్రీనివాస్, ఎస్‌బీ డీఎస్పీ రమేష్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్ పాల్గొన్నారు. బాపూజీ ఆశయాలకోసం కలిసి పని చేద్దాం : కలెక్టర్ గ్రామ స్వరాజ్యానికై కలలుగన్న బాపూజీ ఆశలు, ఆశయాలను నిజం చేసే విధంగా కలి సి పని చేద్దామని కలెక్టర్ సి.నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లాకేంద్రంలోని రామగిరిలో గల గాంధీ మహాత్ముడి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంగ్లేయుల పా లన నుంచి అహింసాయుత మార్గంలో సత్యాగ్రహం ద్వారా దేశానికి స్వాతంత్రాన్ని తీసుకొచ్చిన ఘనత గాంధీకే దక్కిందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జీ ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ మునిసిపల్ చైర్మన్ ఎన్నిక నేడు

**నకిరేకల్–నవభూమి:** నకిరేకల్ మునిసిపల్ చైర్మన్ ఎన్నిక గురువారం ఉదయం 11గంటలకు నిర్వహించనున్నారు. చైర్మన్ ఎన్నిక కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నల్లగొండ ఇన్‌చార్జి ఆర్డీవో శ్రీదేవి ఎన్నికల అధికారిగా వ్యవహరించనున్నట్లు కమిషనర్ పి. బాలయ్య తెలిపారు. మునిసిపాలిటీ పరిధిలో 20 వార్డులకు కాంగ్రెస్ నుంచి ఇద్దరు ఫార్వర్డ్‌బ్లాక్ నుంచి గెలిచిన ఆరుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరడంతో కాంగ్రెస్ బలం ఎని మిదికి చేరింది. ఇటీవల బీఆర్‌ఎస్‌కు చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరడంతో కాంగ్రెస్‌కు 16మంది కౌన్సిలర్ల బ లం చేకూరింది. ఆగస్టు 12వ తేదీన బీఆర్‌ఎస్‌కు చెందిన మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాసగౌడ్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో చైర్మన్ పదవి కోల్పోయాడు. అప్పటినుంచి వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. గురువారం నిర్వహించనున్న చైర్మన్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీకి 16 మంది కౌన్సిలర్ల బలం ఉన్నందున అతి సులభంగా తమ పార్టీ అభ్యర్థి ఎన్నిక కావడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు దీమాతో ఉన్నారు. 9వ వార్డు కౌన్సిలర్ చౌగోని రజిత చైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశం ఉన్నట్లు తెలిసింది. సెప్టెంబరు 28న లండన్ పర్యటనకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వెళ్లే ముందు 16మంది కౌన్సిలర్లను పిలుపించుకుని చైర్మన్ ఎన్నిక సజావుగా జరిగే విధంగా అందరూ ఐక్యతతో సహకరించాలని చెప్పినట్లు తెలిసింది.



## ప్రేమించిన అమ్మాయితో పెళ్లి కాదేమో అని యువకుడు ఆత్మహత్య

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 04** తన మేనమామ కూతురుని ప్రేమించినా యువకుడు తనతో ఇంటివాళ్ళు ప్రేమ పెళ్లికి ఒప్పుకుంటారో లేదో అని భయాందోళనకు గురై ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పురపాలక కేంద్రంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది.ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పురపాలక కేంద్రంలోని తొమ్మిదవ వార్డు కు చెందిన చిలుక శ్రీకాంత్ 22 ప్రైవేట్ జాబ్ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా ఇతని తండ్రి చిన్న తనంలోనే మరణించగా తల్లి పాలనలో అన్నతో శివ తో కలిసి ఉంటున్నాడు ఈ నేపథ్యంలో. గతంలో తనమానమామ వాళ్లకు సంబంధాలు సరిగా లేకపోవడం, గొడవలు కావడంతో తన మేనమామ కూతురిని ప్రేమించిన శ్రీకాంత్ తనకు ఇచ్చి పెళ్లి చేస్తారో లేదో అని భయాందోళనకు గురైన శ్రీకాంత్ బుధవారం రాత్రి అందరూ బతుకమ్మల సంబరాల్లో మునిగి ఉండగా ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఇంట్లో గడియ పెట్టుకొని ఫ్యానుకురేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బతుకమ్మ సంబరాలు ముగించుకొని తల్లి తిరిగి రాగ గడియ తెరవకపోవడంతో కిటికీ సందులతో నుండి చూడగా శ్రీకాంత్ ఫ్యాన్ కు వేలాడుతూ ఉండడంతో కేకలు వేయగా ఇరుగుపొరుగు వచ్చి చూసి శ్రీకాంత్ మృతి చెందాడని వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహానికి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు.చేతికంది వచ్చిన కొడుకు ఉరివేసుకొని మరణించడం చూసి తల్లి కన్నీరుగా విలపిస్తుండగా ఆ ప్రాంతమంతా శోకసముద్రంగా మారింది.



## దేవాలయ నూతన చైర్మన్ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం

**హుజూర్ నగర్ నవభూమి ప్రతినిధి** మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆది వరాహా లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానమునకు ఒక సంవత్సర కాల పరిమితికి నూతన చైర్మన్, ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం శుక్రవారం ఉదయము ఆలయము నందు జరిగింది ఆలయ చైర్మన్‌గా యరగాని గురవయ్య,ధర్మకర్తలుగా గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్, మెరిగ కవిత, వేముల నరసింహారావు, కోలా కృష్ణప్రసాద్, పెనుబేల్లి హనుమంతరావు, ముదుంబై హరీష్ కుమారా చార్యులు లు ప్రమాణ స్వీకారం చేశారు, ఈ కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిగా గుజ్జుల కొండారెడ్డి, పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముదుంబై హరీష్ కుమారా చార్యులు, యరగాని నాగన్న గౌడ్, దేశ్ముఖ్ అరుణ్ కుమార్, గూడేపు శ్రీనివాస్, ఈడుపుగంటి సుబ్బారావు, దొంగరి వెంకటేశ్వర్లు, రామీ రెడ్డి, నర్సింగ్ వెంకటేశ్వర్లు, కుక్కుడపు బాలకృష్ణ, గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.





# జిల్లాలో నూతన ఇసుక పాలసీ



**సూర్యాపేట–నవభూమి:** జిల్లాలో వ్యక్తిగత, ప్రభుత్వ నిర్మాణ పనులకు ఇసుక లభించడం లేదు. స్థానికంగా ఇసుక రవాణాకు రెవెన్యూ అధికారులు అనుమతి ఇవ్వడంలేదు. ఇటీవల వర్షాలకు మూసీ ప్రాజెక్టు నిండి నదిలో నీరు ప్రవహిస్తుండటంతో ఇసుక లభ్యత కరువైంది. ఈ కారణంగా ఇసుక ధరలు భారీగా పెరిగాయి. దీంతో పేదలకు ఇళ్ల నిర్మాణాలు భారంగా మారాయి. అయితే ఇలాంటి పరిస్థితుల నుంచి సామాన్యులు బయటపడేందుకు నూతన ఇసుక పాలసీ అమలుకోసం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వివిధ విభాగాల అధికారులతో సమీక్షించారు. త్వరలో ఆనలైనలో దరఖాస్తు చేసుకుంటే ఇంటికే ఇసుక రవాణా చేయాలని భావిస్తున్నారు. ఈ విధానంతో ఇసుక ధరలు మరింత తగ్గి సామాన్యుడికి అందుబాటులోకి రానుంది.జిల్లాలో గతంలో ఇసుక రవాణాకు పలుప్రాంతాల్లో అధికారులు అనుమతులు ఇవ్వడంతో వ్యాపారులు రవాణాచేశారు. దీంతో నిర్మాణాలకు ఎలాంటి ఇబ్బంది కలుగలేదు. కానీ ఇటీవల అనుమతులు నిలిపివేయడంతో పాటు ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టడంతో అక్రమ దందాకు కూడా చెక్‌పడింది. దీంతో నిర్మాణ పనులు నిలిచిపోతున్నాయి. ఈ పరిస్థితిని ఆసరా చేసుకుని కొంతమంది వ్యాపారులు అక్రమమార్గంలో ఇసుకను రవాణా చేస్తూ పలుచోట్ల పోలీసులకు పట్టుబడుతున్నారు.భారీగా పెరిగిన ధరలు జిల్లాలో మూసీ పరివాహక ప్రాంతంతో పాటు పలు ప్రాం తాల్లో ఇసుక లభ్యత ఉండేది. ఇటీవలి వర్షాలకు వాగుల్లో వరద ఉధృతి పెరగడంతో ఇసుక లభ్యం కావడం లేదు. అయితే అక్రమమార్గంలో ఇసుక తరలిపోతుండడంతో దృష్టి సారించిన అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి అక్రమ రవాణాను అడ్డుకుంటున్నారు. ప్రతి రోజూ జిల్లా పరిధిలో పదుల సంఖ్యలో ఇసుకట్రాక్టర్లు పట్టుబడుతున్నాయి. ఇదిలా ఉండగా కొంతమంది వ్యాపారులు ఇసుకను పెద్దమొత్తంలో డంప్ చేశారు. ప్రస్తుతం ఇసుక కొరత ఏర్పడటంతో ధరలు భారీగా పెంచారు. గతంలో ట్రాక్టర్ ఇసుకకు రూ.2 వేల నుంచి రూ.2200 వరకు ఉండేది, ప్రస్తుతం రూ.3వేల నుంచి రూ.4వేల వరకు వసూలు చేస్తున్నారు. డబ్బులు ఎక్కువ చెల్లించినా కొన్నిచోట్ల ఇసుక దొరకని పరిస్థితి నెలకొంది.పూర్తయిన సమీక్షలు జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు ప్రజలకు ఇంటి వద్దకే ఇసుకను అందించేందుకు నూతన ఇసుక పాలసీని అమలు చేయాలని ప్రభుత్వం భావించింది. అందుకోసం ఇటీవల కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించారు. ఇతర జిల్లాలో అమలవుతున్న నూతన ఇసుక పాలసీ విధానాన్ని అధ్యయనం చేసి జిల్లాలోనూ అమలుచేయాలని ప్రణాళిక రూపొందించారు. దీంతో నూతన ఇసుక పాలసీ విధానం త్వరలో అమలు కానుంది.అక్రమమార్గాల్లో జిల్లాలో ఇసుక అక్రమ రవాణా ఇంకా సాగుతోంది. ఇప్పటివరకు ట్రాక్టర్లలో అనుమతులు ఉన్నా, లేకున్నా సాగిన దందా ఇటీవల ఏకంగా లారీల్లో అక్రమంగా తరలిస్తున్నారు. ఎక్కువగా సూర్యాపేట మండలం రాయినిగూడెం, టేకుమట్ల, కేటీఅన్నారం, కాసరాబాద, పెన్‌పహాడ్ మండలం దోసపహాడ్, అనాజీపురం, అర్వపల్లి మండలం జాజిరెడ్డిగూడెం, చాకలిగూడెం, కొత్తగూడెం, నాగారం మండలంలోని పేరబోయినగూడెం, మోతె మండలంలోని కూడలి, ఉర్లుగొండ, ఆత్మకూర్(ఎస్) మండలంలోని మక్తాకొత్తగూడెం, శెట్టిగూడెం, పాతర్లపహాడ్, బొప్పారం, ముక్కుడుదేవులపల్లి, రామన్నగూడెం, నూతనకల్ మండలంలోని యడవెల్లి, లింగంపెల్లి, దిర్శనపల్లి, మామిళ్లమడవ గ్రామాల నుంచి ఇసుకను రవాణా చేస్తున్నారు.కోరుకున్న చోటుకే ఇసుక రవాణా నూతన ఇసుక పాలసీ విధానంలో భాగంగా ముందుగా ఇసుక లభించే ప్రాంతాలను మైనింగ్ శాఖ అధికారులు గుర్తించనున్నారు. అనంతరం వాటి పరిధిలో ట్రాక్టర్ల యజమానుల నుంచి నిర్ణయించిన మొత్తాన్ని డిపాజిట్ రూపంలో సేకరించి నూతన ఇసుక పాలసీకి అనుమతిస్తారు. ఇసుక రవాణాకు నమోదు చేసుకున్న ట్రాక్టర్ల ద్వారానే ఇసుకను సరఫరా చేయాల్సి ఉంటుంది. ఇసుక అవసరమైన వారు మీ సేవా కేంద్రాల్లో వారి దూరాన్ని బట్టి డబ్బులు చెల్లించి రశీదు పొందాలి. ఆ రశీదును ఇసుక పాలసీ నిర్వహకులకు అందిస్తే దాని ఆధారంగా ఇసుకను దిగుమతి చేస్తారు. మొదటి ఐదు కిలోమీటర్ల పరిధిలో ఓ ధరను నిర్ణయించనున్నారు. అందులో రవాణా ఖర్చు, ఇసుక లోడింగ్ చార్జి, నిర్వహణ ఖర్చు, సీనరేజ్‌ల చార్జీ, గ్రామపంచాయతీ పన్ను ఈవిధంగా అన్ని కలిపి సుమారు ఒక్కో ట్రాక్టర్‌కు రూ.1800వందల నుంచి రూ.2వేలుగా నిర్ణయించే అవకాశాలు ఉన్నాయి. అందులో నుంచి ట్రాక్టర్ కిరాయి, లోడింగ్ చార్జీ, మొత్తం ట్రాక్టర్ యజమాని బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నారు. ఈ విధంగా నూతన ఇసుక పాలసీని అమలు చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేశారు. నూతన పాలసీని అమలు చేస్తే ఇసుక అక్రమ దందాను అరికట్టడంతో పాటు వినియోగదారులకు తక్కువ ధరలో ఇసుక లభిస్తుంది. ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ఈ విధానం నల్లగొండ జిల్లాలో కొన్నేళ్లుగా అమలు చేయడంతో సత్ఫలితాలు ఇస్తోంది.ఆనలైన విధానంతో తక్కువ ధరకు ఇసుక ఆనలైన విధానం ద్వారా జిల్లాలో వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక లభించే అవకాశం ఉంది. నూతన ఇసుక పాలసీతో ప్రభుత్వానికి ఆదాయం సమకూరనుంది. అక్రమంగా ఇసుక తరలింపునకు అడ్డుకట్టపడే అవకాశం ఉంది. సంబంధిత వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకున్న ట్రాక్టర్ల ద్వారా మాత్రమే ఇసుకను రవాణా చేయాల్సి ఉంటుంది. దీనికి తోడు దరఖాస్తుదారుడు పేర్కొన్న అడ్రస్‌కు ఇసుకను రవాణా చేస్తారు.

## డిజిటల్ సర్వేకు సహకరించాలి

**మద్దిరాల, –నవభూమి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న డిజిటల్ కార్డు సర్వేకు సహకరించాలని పంచాయతీరాజ్ కమిషనర్ అనితారామచంద్రన అన్నారు. గురువారం మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో నిర్వహించిన కుటుంబ సర్వేను ఆమె పరిశీలించారు. కుటుంబ వివరాలను పూర్తిగా అందజేయాలని యజమానులను కోరారు. అధికారులు సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించి డిజిటల్ కార్డులను అందించాలన్నారు. అదేవిధంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ప్రజలు అధికారులకు సహకరించాలని సూచించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ అమీనసింగ్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, మండల ప్రత్యేకాధికారి నాగయ్య, ఏపీవో గుండు వెంకన్న, ఎంపీవో ఇబ్రహీం, పంచాయతీ కార్యదర్శులు పుష్ప, బద్ధం ఉమ, అధికారులు పాల్గొన్నారు.



# జిల్లాలో 370 ధాన్యం కొనుగోలు కేంద్రాలు.. ప్రతి కేంద్రంలో సన్నరకం కొనుగోలు

## వచ్చే వారంలో కేంద్రాలను ప్రారంభించాలి

## జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశాలు

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 4:–** ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలుకు అవసరమైన కొనుగోలు కేంద్రాలను వచ్చే వారంలో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్, పౌరసరఫరాల, మార్కెటింగ్, సహకార శాఖ అధికారులు హాజరుకాగా వీడియో కాన్ఫరెన్స్ వివరాలను తహసిల్దార్ ఎన్.హరిబాబు వివరించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా 370 దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేనున్నట్లు ఇందులో 175 ఐకేపీ కేంద్రాలు 151 పిఎసిఎస్ కేంద్రాలు 19 రైతు సహకారంతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపినట్టు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఒకటి దొడ్డ రకం ధాన్యం కొనుగోలు కేంద్రం మరొకటి సన్న రకం దాన్యం కొనుగోలు కేంద్రం ఉంటుందని చెప్పినట్టు తెలిపారు గ్రేడ్ వన్ ధాన్యానికి రూ. 2,320లు, సాదరణ రకంధాన్యానికి రూ. 2,300లతో పాటు అదనంగా 500 రూపాయలు బోనస్ ఇస్తున్నట్లు చెప్పారు. వచ్చేవారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆ కేంద్రాల వద్ద మంచినీరు నీడ ఇతర మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించినట్లు తెలిపారు అన్ని కేంద్రాల వద్ద జనుప సంచులు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి కేంద్రంలో 30 టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, అందుబాటులో ఉంచుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలు జిల్లాల నుండి ధాన్యం రాకుండా రాష్ట్ర జిల్లా సరిహద్దులలో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిపారు. ధాన్యం అమ్ముకున్న రైతులకు వెంటనే డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రతి రైతు తప్పనిసరిగా పాస్బుక్ ఆధార్ కార్డు ఖాతా నెంబరు ఇవ్వాలని సూచించారు కొనుగోలు కేంద్రాలపై గ్రామ స్థాయిలో కరపత్రాలు, పోస్టర్ల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించినట్టు చెప్పారు కొనుగోలు కేంద్రాలను సబ్ కలెక్టర్, ఎంపీడీఓలు తహసిల్దారులు పర్యవేక్షించనున్నట్లు తెలిపినట్టు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో వచ్చిన ధాన్యాన్ని ఏరోజుకారోజు ధాన్యం ఎగుమతి చేసుకునేలా మిల్లర్లు దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్టు చెప్పారు. కార్యక్రమంలో డిఎస్పి కె.రాజ శేఖర్ రాజు, ఎడిఎ బి.దేవ్ సింగ్, మండల వ్యవసాయ అధికారులు సైదానాయక్, గుర్రం సరిత, ఏఈ వరలక్ష్మి, సిఐలు వీరబాబు నాగార్జున, కరుణాకర్, ఎస్ఐలు లోకేష్ కుమార్, కృష్ణయ్య, సహకార అధికారి కృష్ణ, పాల్గొన్నారు

# కృష్ణానదిలో తండ్రి అస్థికలు నిమజ్జనం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ నవభూమి ప్రతినిధి** రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తన తండ్రి దివంగత నలమాద పురుషోత్తం రెడ్డి గారి అస్తికలను శుక్రవారం రోజున కృష్ణా నదిలో నిమజ్జనం చేశారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవలనే దివంగతులైన విషయం విదితమే.తాను ప్రాతినిధ్యం వహిస్తున్న హుజుర్నగర్ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలం మట్టపల్లి లోని అత్యంత పురాతనమైన శ్రీశ్రీశ్రీ మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం సన్నిధి గుండా ప్రవహిస్తున్న కృష్ణా నది సంగమంలో అపరాండం వేళా శాస్త్ర యుక్తంగా నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




# రెండో రోజు కొనసాగిన న్యాయవాదుల నిరసనలు



**హుజూర్‌నగర్ నవభూమి ప్రతినిధి** న్యాయవాదులపై జరుగుతున్న భౌతిక దాడులను నిరసిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హుజూర్ నగర్ న్యాయవాదులు శుక్రవారం కూడా తమ విధులను బహిష్కరించి కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ కొరకు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే రూపొందించి అమలు పరచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. లేనట్లయితే దేశవ్యాప్తంగా లక్షలాదిమంది న్యాయవాదులు తమ రిమాండ్ల సాధన కొరకు ఉద్యమించనున్నట్లు హెచ్చరించారు. హైదరాబాద్ న్యాయవాది ఖలీం తో సహా దేశ వ్యాప్తంగా న్యాయవాదులపై భౌతిక దాడులకు పాల్పడిన పోలీసులపై కేసులు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తమ విధుల బహిష్కరణకు సహకరించాలని కోరుతూ రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్ రెడ్డి, సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ లకు వారు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, చనగాని యాదగిరి, ఉప్పల గోపాలకృష్ణమూర్తి, ఉదారి యాదగిరి, పిడమర్తి చంద్రయ్య, శ్రీను నాయక్, రామినేని వెంకటేష్, నాగరాజు నాయక్, జుట్టుకొండ సత్యనారాయణ, గొట్టే ప్రశాంత్, మద్దుల నాగేశ్వరరావు, వెంకటేష్ నాయక్, పసుపులేటి వీరు, మంత్రిప్రగడ నరసింహారావు, పెండెం సాయిరాం, శంకర్ నాయక్, నాగూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి షాది ముబారక్ సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ అక్టోబర్ 4:–** కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పేద మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ వరమని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 207 కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, పద్మ, జవహర్, సాడత్, కాంగ్రెస్ నాయకులు నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరు బాలు, పోడిల శ్రీనివాస్, తలకొప్పులా సైదులు, బసవయ్య గౌడ్, నరేందర్ గౌడ్, బెజ్జం సాయి, ఇబ్రాయిల్, శంకర్ రెడ్డి, బాసాని గిరి, బంటు లక్ష్మీనారాయణ, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..





# ఫ్యామిలీ డిజిటల్ ఫోటో కార్డు సర్వేను పరిశీలించిన తహసీల్దార్ హరిబాబు





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 4:–** మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని 23వ వార్డులో ని అశోక్ నగర్, వాసవికాలనీ, సంతోష్ నగర్లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పైలట్ ప్రాజెక్టును శుక్రవారం తహసీల్దార్ ఎన్.హరిబాబు పరిశీలించారు. వార్డులో మున్సిపల్ అధికారులు 6 బృందాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం కుటుంబంలో ఎంతమంది అందరి పేర్లు నమోదు, లేని వారిని తొలగిస్తూ ఉన్నారు. నూతనంగా కుటుంబ సభ్యులను, కొత్త ఓటర్లను చేర్చాలని అభ్యర్ధిస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, డిఇఇ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ ఎండీ.జాఫర్, జెఏఓ ధనుంజయలు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్ వెలుగుల మధ్య డీఎస్సీ పత్రాల పరిశీలన

**నల్గొండ –నవభూమి:** సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులో ధ్రువీకరణ పత్రాలు పరిశీలన చేస్తున్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నల్గొండలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో రెండో రోజు ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎల్‌పీటీ, పీఈటీ, విభాగాల్లో ధ్రువపత్రాల పరిశీలన చేపట్టారు.వీటిని సెల్‌ఫోన్ లైట్ల మధ్య చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. మధ్యాహ్నం నుంచి వర్షం పడటం, కరెంట్ పోవడంతో పరిశీలనకు ఆటంకం ఏర్పడింది. స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్, సోషల్, తెలుగు, హిందీ సబ్జెక్టుల కౌంటర్‌ల వద్ద ఈ పరిస్థితి నెలకొంది. 713 మంది అభ్యర్థుల పరిశీలన పూర్తి.. రెండు రోజుల్లో మొత్తం 713 మంది అభ్యర్థులు తమ ధ్రువపత్రాలను పరిశీలించుకున్నారు. మొత్తం 1494 మంది అభ్యర్థులకు ఇంకా 781 మంది రావాల్సి ఉంది. ఎస్‌జీటీలో 1041 మందికి గాను 543 మంది, పీఈటీ 18 మందికి 10 మంది అభ్యర్థులు తమ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించుకున్నారు. శుక్రవారం, శనివారం కూడా పరిశీలన కొనసాగుతుందని డీఈవో బి.భిక్షపతి తెలిపారు.

